ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 29.12.2025 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ శాసన సభ, శాసన మండలి సమావేశాలు శుక్రవారానికి వాయిదా పడ్డాయి.

2. కేంద్ర ప్రభుత్వ నుంచి రాష్ట్ర అవసరాలకు తగినంత యూరియా సరఫరా కాకపోవడం వల్లనే రైతులు ఇబ్బంది పడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు.

3. గల్ఫ్ కార్మికుల కోసం ప్రవాసీ ఆరోగ్య శ్రీ పథకం ప్రవేశపెట్టే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

4. రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగే అవకాశం ఉందని పలు జిల్లాలకు వాతావరణ కేంద్రం ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది.

---------------------------

**సమావేశాలు – సంతాపం**

రాష్ట్ర శాసన మండలి, శాసన సభ సమావేశాలు ఈ ఉదయం ప్రారంభం అయ్యాయి. ఇటీవల మరణించిన మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర రెడ్డి, శాశనసభ మాజీ సభ్యులు కొండా లక్ష్మా రెడ్డి మరణం పట్ల శాసనసభ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. స్పీకరు గడ్డం ప్రసాద కుమార్ సంతాప తీర్మానలను ప్రవేశపెడుతూ, ఐదు సార్లు శాసనసభకు ఎన్నికయి, మంత్రిగా, PCC సీనియర్ ఉపాధ్యక్షులుగా వ్యవహరించారని చెప్పారు. చేవెళ్ళ నియోజక వర్గానికి ప్రాతినిద్యం వహించిన లక్ష్మా రెడ్డి 84 ఏళ్ళ వయస్సులో ఇటీవల మరణించటం పట్ల స్పీకరు సంతాపం

వ్యక్తం చేశారు.  మాజీ సభ్యుల మరణం పట్ల సభ రెండు నిముషాలు మౌనం పాటించి నివాళి అర్పించింది. జీరో అవర్ తర్వాత సభ వచ్చే నెల 2వ తేదీకి వాయిదా పడింది.

**MSL**

-------------------------

**రివైజ్డ్ యూరియా**

యూరియా సరఫరా, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని, రాష్ట్ర అవసరాలకు తగినంత యూరియా సరఫరా కాకపోవడం వల్లనే రైతులు ఇబ్బంది పడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. శాసనసభలో ఒక సభ్యుడు లేవనెత్తిన అంశంపై స్పందిస్తూ... రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో వున్న యూరియాను సమంగా పంపిణీ చేసేందుకు మాత్రమే యాప్ ను ప్రవేశపెట్టిందని వివరించారు. అంతకుముందు దుబ్బాక సభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి ఈ అంశాన్ని లేవనెత్తుతూ, రైతులు యూరియా కొరతను ఎదుర్కొంటున్నారన్నారు

**బైట్ – జూపల్లి కృష్ణారావు**

కాగా, పంటల కొనుగోళ్లు కేంద్ర సంస్థల ద్వారా జరుగుతున్నాయని మంత్రి జూపల్లి కృష్ణారావు మరో సభ్యుడు లేవనెత్తిన అంశాలకు స్పందిస్తూ చెప్పారు. బి.ఆర్.ఎస సభ్యులు పల్లా రాజేశ్వరరావు ఈ అంశాన్ని లేవనెత్తుతూ రాష్ట్రంలో పలు చోట్ల పంట కొనుగోళ్ల విషయంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.

**ఎమ్.ఎస్.ఎల్**

---------------------

**మండలి**

గల్ఫ్ కార్మికుల కోసం ప్రవాసీ ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ శాసన మండలిలో చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సభ్యుడు తీన్మార్ మల్లన్న ఈ మేరకు పిటషన్ సమర్పిస్తూ ఈ అంశంపై మాట్లాడారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. శీతాకాల సమావేశాల్లో భాగంగా శాసన మండలిలో ఈ రోజు పలు అంశాలను సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు.

బీఆర్ఎస్ సభ్యులు శ్రవణ్ కుమార్, సురభి వాణీదేవి మాట్లాడుతూ.. ఆటిజం పిల్లలు, వారి తల్లిదండ్రులు సమాజంలో వివక్షకు గురవుతున్నారని, ప్రభుత్వం రిహాబిలిటేషన్ సెంటర్లు, కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రైవేటు రిహాబిలిటేషన్ సెంటర్లలో లక్షల రూపాయలు భారంగా మారుతున్నాయని అన్నారు. సీపీఐ సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. రీజినల్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ విషయంలో ప్రభుత్వం మరోసారి సమీక్షించాలని, అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ పూర్తిగా ఒకే దూరంలో ఉండేలా చూడాలని కోరారు. అలాగే, భూ నిర్వాసితులకు మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

**జీఎస్**

---------------------------

**వాయిదా**

వచ్చే బడ్జెట్ సమావేశాల నాటికి కొత్తగా పునర్ నిర్మిస్తున్న భవనం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. భవన నిర్మాన పనులు 90 శాతం పూర్తయ్యాయని చెప్పారు.

**బైట్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

సభ ప్రారంభమైన వెంటనే శాసన మండలిలో మాజీ ఎమ్మెల్సీలు మాధవరం జగపతి రావు, అహ్మద్ పీర్ షబ్బీర్‌లకు సంతాపం తెలిపింది. అనంతరం చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.. కొత్తగా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసి శాసన మండలికి తొలిసారి వచ్చిన వివేక్ వెంకటస్వామి, అజారుద్దీన్ లను సభకు పరిచయం చేశారు. పలు అంశాలపై చర్చ అనంతరం శాసన మండలి శుక్రవారానికి వాయిదా పడింది.

**జీఎస్**

------------------------

**జీరో అవర్**

శాసనసభ జీరో అవర్ లో పలువురు సభ్యులు తమ నియోజకవర్గాల సమస్యలను ప్రముఖంగా ప్రస్తావించారు. పరిగి ప్రతినిధి  టి.రామ్మోహన్  రెడ్డి ఉద్యోగంలో వున్న ఉపాధ్యాయులకు టెట్ మార్గదర్శకాల నుంచి మినహాయింపు కల్పించేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. ఇబ్రహీంపట్నం సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పలు శివారు కాలనీలు వర్షాల వల్ల ముంపుకు గురవుతున్నాయని, కాలనీవాసుల భద్రతకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. కరీంనగర్ సభ్యులు గంగుల కమలాకర్ మాట్లాడుతూ... తిరుమల, శబరిమలలో తెలంగాణ భవన్ నిర్మాణాలను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. బాల్కొండ సభ్యులు వేముల ప్రశాంత రెడ్డి మాట్లాడుతూ... భీమ్‌గల్ లో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కామారెడ్డి సభ్యులు వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ... ప్రజా ప్రతినిధులు మాట్లాడే సమయంలో భాషా మర్యాద పాటించాలని, ప్రస్తావించారు. యాకూత్‌పురా సభ్యుడు జాఫర్ హుస్సేన్ మాట్లాడుతూ... ముఖ్యంగా పాతనగరం వీధులలో పారిశుద్ధ్యం సమస్య తీవ్రంగా వుందని, పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ఆలేరును రెవిన్యూ డివిజన్ చేయాలని ఆ నియోజకవర్గం సభ్యుడు బీర్ల ఐలయ్య, సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కొత్త గూడెం సభ్యుడు కూనంనేని సాంబశివరావు, హైదరాబాద్ లోని మూసారాంబాగ్ వంతెనను వేగంగా పూర్తి చేయాలని అంబర్ పేట సభ్యుడు కాలేరు వెంకటేశం, మాజీ సర్పంచ్ ల బిల్లులను వెంటనే మంజూరు  చేయాలని జనగామ సభ్యుడు పల్లా రాజేశ్వరరావు ప్రస్తావించారు. కాగా, ఇటీవల ఎన్నికైన జూబ్లీహిల్స్ ప్రతినిధి నవీన్ యాదవ్ సహా పలువురు తమ నియోజకవర్గాలలో స్థానిక సమస్యలను ప్రస్తావించారు.

**MSL**

-----------------------------------

**జీ రామ్ జీ**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ జీ రామ్ జీ బిల్లుపై పార్లమెంట్ ఆమోదం తెలుపడం పట్ల జగిత్యాల జిల్లా కమలాపూర్ గ్రామ సర్పంచ్ కుమ్మరి తిరుపతి సంతోషం వ్యక్తం చేశారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ....

**బైట్ - తిరుపతి**

**పీటీసీ - జగిత్యాల జిల్లా**

--------------------------

**ప్రమాదం**

ఈరోజు ఉదయం ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అంజనాపురం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందగా, ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. కారు, లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు చెప్పారు.

**పీటీసీ - ఖమ్మం**

--------------------------

**చాడ**

దేశంలోని ఎర్రజెండా పార్టీలన్నీ ఏకం కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలలో భాగంగా, రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన కార్యక్రమానికి వచ్చిన ఆయన.. తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, బద్దం ఎల్లా రెడ్డి ని గుర్తు చేసుకున్నారు.

**పీటీసీ - సిరిసిల్ల**

-------------------------------

**యూరియా**

సంగారెడ్డి జిల్లాలో సరిపడినంత యూరియా ఉన్నట్టు జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ తెలిపారు. జిల్లాలో వరి, ఇతర కూరగాయ పంటలకు 3వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉందన్నారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ..

**బైట్ - శివప్రసాద్**

**పీటీసీ - సంగారెడ్డి**

--------------------------------

**అవార్డు**

మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగిన అంతర్జాతీయ వ్యవసాయ, ఉద్యాన సాంకేతిక ప్రదర్శనలో తెలంగాణ ఉద్యాన శాఖ స్టాల్‌కు ప్రథమ బహుమతి లభించింది. ఈ ప్రదర్శనలో 26 రాష్ట్రాల స్టాళ్లను ఏర్పాటు చేశారు. వైవిధ్య భరితంగా ఉన్న తెలంగాణ స్టాల్‌కు మొదటి బహుమతి ఇచ్చారు.

**డెస్క్**

---------------------------

**చలి**

రాష్ట్రంలో చలి తీవ్రత మరింత పెరిగింది. కొన్ని రోజులుగా పలు జిల్లాల్లో 10 డిగ్రీల లోపే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గడిచిన 24 గంటల్లో కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(యు)లో 7.1 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదయ్యింది. రాష్ట్రంలో ఈరోజు, రేపు కూడా చలి తీవ్రత పెరిగే అవకాశాలు ఉన్నాయని వాతావరణ విభాగం తెలిపింది. 14 జిల్లాలకు 'ఆరెంజ్' హెచ్చరికలు జారీ చేసింది.

**పీఎస్**

-------------------------------

**యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి**

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో రేపు వైకుంఠ ఏకాదశి వేడుకల కోసం అధికారులు ఏర్పాటుల పూర్తి చేశారు. రేపు ఉదయం ఐదున్నర గంటలకు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు గరుడ వాహనంపై లక్ష్మీ నరసింహ స్వామి దర్శనమివ్వనున్నారు.

**పీటీసీ - యాదాద్రి భువనగిరి**

--------------------------

**వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ఏర్పాటుల్ పూర్తయ్యాయని ఈవో రమాదేవి తెలిపారు. రేపు ప్రధాన ఆలయమైన రాజ రాజేశ్వర స్వామి సన్నిధిలో ఉత్సవం ఏకాంతంగా నిర్వహిస్తామన్నారు.

**పీటీసీ - రాజన్న సిరిసిల్ల**

---------------------------

**భద్రాచలం**

భద్రాచలంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం విధులలో చేపట్టవలసిన కార్యాచరణపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సాయంత్రం గోదావరి తీరంలో జరిగే తెప్పోత్సవానికి హంస వాహనాన్ని సిద్ధం చేసి.. ట్రయల్ రన్ నిర్వహించామన్నారు.

**PTC-B. KGM**

---------------------------

**కోమటిరెడ్డి**

బాలికలు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని రాష్ట్ర రోడ్లు, భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా మాడుగులపల్లిలో 6 కోట్ల పైచిలుకు నిధులతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ పాఠశాల, కళాశాల భవనాలను నిన్న సాయంత్రం మంత్రి ప్రారంభించారు.

**పీటీసీ - నల్గొండ**

--------------------------------